సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 6 డిసెంబర్ 2024












# విడిపోదాం...

## ప్రేమ..పెండ్లి..విడాకులు




**సినీ ఇండస్ట్రీలో లవ్?, డేటింగ్, డివోర్స్? అనేవి కామన్?. సౌత్ టు నార్త్ ఇండస్ట్రీలో ఎందరో ప్రేమ పెళ్లి చేసుకుని విడిపోయిన వారున్నారు. కోలీవుడ్?లో రెండేళ్ల క్రితం హీరో ధనుశ్?, ఐశ్వర్య రజనీకాంత్‌ల డివోర్స్? వ్యవహారం ఎంత హాట్? టాపిక్?గా మారిందో తెలిసిన విషయమే. ఇప్పుడు మళ్లీ తమిళ పరిశ్రమలో మరో స్టార్ కపుల్ విడిపోయి ఫ్యాన్స్?కు షాకిచ్చారు. 11 ఏళ్ల పాటు అన్యోన్యంగా కలిసి ఉన్న ఈ జంట ఇప్పుడు విడిపోవడాన్ని ఫ్యాన్స్?జీర్ణించుకోలేకపోతున్నారు.**

# విడిపోదాం...

# ప్రేమ..పెండ్లి..విడాకులు



అంతేకాకుండా - ధనుశ్? స్నేహితుడు, ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ తాజాగా తన భార్య నుంచి విడిపోయినట్లు తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేశారు. అయితే విడిపోవడానికి గల కారణాన్ని తెలుపలేదు. "చాలా ఆలోచించి చివరికి విడిపోవాలని నేను, సైంధవి డిసైడ్ చేసుకున్నాం. పరస్పర అంగీకారంతోనే మా డివోర్స్. మా నిర్ణయాన్ని మీడియా మిత్రులు, అభిమానులు అర్థం చేసుకొని, మా ప్రైవసీని గౌరవిస్తారని ఆశిస్తున్నాం. మా నిర్ణయం ఇద్దరికి మంచిదని అనుకున్న తర్వాతే డివోర్స్?కు సిద్ధమయ్యాం" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ విషయం కోలీవుడ్?లో హాట్?టాపిక్?గా మారింది. ఈ జంట విడిపోవడంపై అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సౌత్ ఇండస్ట్రీలో టాప్ మ్యూజిక్ డైరెక్టర్?గా గుర్తింపు తెచ్చుకున్న జీవీ ప్రకాశ్ ఆస్కార్ అవార్డ్? గ్రహీత ఏఆర్ రెహమాన్ మేనల్లుడిగా చిత్ర పరిశ్రమకు పరిచయమయ్యారు. ఈయన సంగీత దర్శకుడు మాత్రమే కాదు. మంచి నటుడు కూడా. చాలా సినిమాల్లో హీరోగానూ నటించారు. 2013లో గాయనీ సైంధవిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరికి కూతురు అన్వీ కూడా ఉంది. ఇరు కుటుంబ సభ్యుల అంగీకారంతో 2013లో ప్రేమించుకుని పెళ్లి చేసుకున్న ఈ జంట దాదాపు దశాబ్దంపైగా అన్యోన్యంగా కలిసి జీవించింది. అయితే మరో నెలలో వీరి 11వ వెడ్డింగ్ యానివర్సరీ కూడా రానుంది. ఈ క్రమంలోనే ఈ జంట విడాకులు వార్తలు వినడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.

**విడాకులు పెరిగిపోవడానికి ముఖ్యమైన కారణాలు ఇవేనట**

జనజీవనంలో ఎలా ఉన్నా.. సినీ ఇండస్ట్రీలో చాలామంది భార్యాభర్తలు విడాకుల కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. వారి మధ్య అవగాహన లేకపోవడం వల్లే వైవాహిక జీవితంలో ఇబ్బందులు వస్తాయి. అయితే ముఖ్యంగా విడాకులకు కొన్ని రకాల కారణాలు ఉన్నాయి. కొంత మంది భార్యాభర్తలు తమ ఆలోచనలకే విలువనిస్తారు, మరి కొందరు సమాజం కోసం నచ్చకపోయినా జీవిత భాగస్వామితో కలిసి ఉండేందుకు ఇష్టపడతారు. అయితే ఆధునిక కాలంలో విడాకుల కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ప్రతి ఏడాది పెళ్లి చేసుకునే వారి సంఖ్యతో పాటు విడాకుల తీసుకునే వారి సంఖ్య కూడా పెరుగుతూ వస్తోందని అధ్యయనం చెబుతోంది. అయితే భార్యాభర్తలు ఎక్కువగా విడిపోవడానికి కారణాలను కొన్ని సర్వే సంస్థలు విడుదల చేశాయి.

**వేరొకరితో సంబంధం పెట్టుకోవడం**

భార్యాభర్తల మధ్య నమ్మకం ఎంతో ముఖ్యం. వారి శారీరక, మానసిక అవసరాలకు జీవిత భాగస్వామి పైనే ఆధారపడాలి. కానీ కొంతమంది శారీరక అవసరాల కోసం ఇతర వ్యక్తులతో సంబంధాల్ని ఏర్పరచుకుంటు న్నారు. ఈ విషయం తెలిసి జీవిత భాగస్వాములు మనసు విరిగి విడాకులకు వెళుతున్నారు. కాబట్టి మీ శారీరక అవసరాల కోసం జీవిత భాగస్వామి పైనే ఆధారపడితే మీ జీవితంలో విడాకులు అనే పదానికి తావుండదు.

**గౌరవం లోపించడం**

భార్యాభర్తలు ఒకరినొకరు గౌరవించుకోవాలి. ఒకరి ఇష్టాన్ని మరొకరు అంగీకరించాలి. కానీ వివాహం తర్వాత ఎక్కువ మంది తమ కోసమే తాము జీవించేం దుకు ఇష్టపడుతుంటారు. తమతో పాటు జీవించే వ్యక్తి ఇష్టానికి విలువనివ్వరు. ఇది ఎన్నో ఇబ్బందులకు కారణమవుతుంది. ఇలా తమను చిన్నచూపు చూడడం, గౌరవించకపోవడం వల్ల కొంతమంది జీవిత భాగస్వామితో విడిపోయేందుకు ఇష్టపడుతున్నారు.

అర్థం చేసుకోలేక

వివాహం అనేది ఇద్దరు వ్యక్తులను కష్టసుఖాల్లో తోడుగా ఉండేందుకు కలిపే ప్రక్రియ. కానీ ఆ భార్యాభర్తల మధ్య అవగాహన లోపిస్తోంది. ఒకరినొకరు అర్థం చేసుకోలేక పోతున్నారు. ఇద్దరూ కలిసి ఉండటం అంటే ఒకే ఇంటిలో ఉండడం అనుకుంటున్నారు, కానీ ఒకరి కష్ట సుఖాలను మరొకరు అర్థం చేసుకోవడం అని తెలియడం లేదు. దీని వల్ల వారికి ఒకరిపై ఒకరికి గౌరవం, ప్రేమ, నమ్మకం అనేది తగ్గిపోతున్నాయి. భాగస్వామిని అర్థం చేసుకోలేక, దూషించడం, అవమానించడం వంటివి జరుగుతున్నాయి. వీటివల్లే భార్యాభర్తలు విడాకులు తీసుకునేందుకు ముందుకెళుతున్నారు. ఒకరినొకరు అర్థం చేసుకుంటే ఇలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

**ప్రేమ లోపించడం**

వైవాహిక జీవితంలో ప్రేమ ఎంతో ముఖ్యం. ఒకరి పట్ల ఒకరికి ఉన్న ప్రేమ వారిని జీవితాంతం కలిపి ఉంచుతుంది. అయితే భార్యాభర్తల బంధంతో కొన్ని రకాల బాధ్యతలు కూడా వస్తాయి. కొంతమంది ఆ బాధ్యతను నిర్వర్తించలేకపోతున్నారు. ఆర్థిక సమస్యలు,



3వ పేజీ తరువాయి...





ఇంట్లో ఇబ్బందులు వచ్చినప్పుడు జీవిత భాగస్వామి పైనే బరువును పడేస్తున్నారు. ఒత్తిడికి లోనవుతుంటారు. వీటన్నిటి మధ్య వారిలో ప్రేమ లోపిస్తుంది. ఒకరినొకరు ప్రేమించుకోవాలని విషయాన్ని కూడా మర్చిపోతున్నారు. ఇన్ని బాధ్యతలు ఉన్నా ఎన్ని సమస్యలు ఉన్నా భార్యాభర్తలు ఒకరినొకరు ప్రేమించుకుంటూ ఉంటే ఎలాంటి సమస్యా రాదు. ప్రేమ ముందు ఎంతటి సమస్య అయినా దూది పింజలా ఎగిరిపోతుంది.

## లైంగిక సంతృప్తి

వివాహంలో లైంగిక జీవితం కూడా చాలా ముఖ్యం. ఇద్దరి మధ్య లైంగిక అవగాహన తగ్గిపోతే వారిద్దరూ దూరం అయిపోతారు. భాగస్వామిని లైంగికంగా వేధించడం, లైంగికంగా సంతృప్తి పరచలేకపోవడం ఈ రెండూ కూడా విడాకులకు దారితీస్తున్నాయి. వివాహేతర సంబంధాలు పెట్టుకోవడం విడాకుల ప్రమాదాన్ని పెంచుతున్నాయి. మీరు మీ జీవిత భాగస్వామి అవసరాలను గుర్తించి వారికి తగ్గట్టు మెలగవలసిన అవసరం ఉంది. జీవిత భాగస్వామిని లైంగికంగా సంతృప్తి పరచడం అనేది ముఖ్యమైన ప్రక్రియ అని న్యాయస్థానాలు కూడా చెబుతున్నాయి. ఎప్పుడైతే భార్యాభర్తల మధ్య లైంగికంగా దూరం పెరుగుతుందో వారిలో ప్రేమ కూడా తగ్గిపోతుంది. నమ్మకం సడలుతుంది. కాబట్టి భార్యాభర్తలు లైంగిక అవసరాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. లేకుంటే వారి పెళ్లి పెటాకులే అవుతుంది.

## ఎందుకు కామన్?..?

సినిమా ఇండస్ట్రీలో ప్రేమలు, పెళ్లిళ్లు ఆతర్వాత బ్రేకప్ లు, విడాకులు కామన్ అయ్యాయి. కొత్త జంటలతో పాటు ఓల్డ్ కపుల్స్ కూడా విడాకులు తీసుకుంటున్నారు. 20 ఏళ్లకు పైగా కలిసున్నవారు కూడా విడాకులు తీసుకొని అభిమానులకు షాక్ ఇస్తున్నారు. 2024 సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ఇండస్ట్రీలో ఏ ఏ ప్రముఖులు విడాకులు ఈ ఏడాది ప్రారంభంలోనే.. మ్యూజిక్ డైరెక్టర్, అలాగే నటుడు జివి ప్రకాష్ కుమార్ తన భార్యతో విడిపోయారు. జివి ప్రకాష్ తన భార్య సైందవితో విడిపోతున్నట్టు అనౌన్స్ చేశారు. దాంతో అభిమానులు షాక్ అయ్యారు. ఆతర్వాత హీరో జయం రవి కూడా తన భార్య నుంచి విడిపోతున్నట్టు అనౌన్స్ చేసి షాక్ ఇచ్చాడు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో హీరో జయం రవి తన భార్య ఆర్తీతో విడిపోతున్నట్టు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తమ 15 ఏళ్ల వైవాహిక జీవితానికి ముగింపు పలుకుతున్నట్టు ప్రకటించాడు జయం రవి. అయితే ఈ విషయం పై ఆర్తీ స్పందిస్తూ.. విడిపోతున్నట్టు తనకు కూడా తెలియదు అని.. ఎలాంటి సమాచారం లేకుండా రవి విడాకులు తీసుకుంటున్నట్టు అనౌన్స్ చేశారని ఆమె ఆరోపించారు. అప్పట్లో ఈ వార్త పెద్ద దుమారం రేపింది. ఇక తాజాగా ఏ ఆర్ రెహమాన్ కూడా తన భార్యతో విడిపోతున్నాట్టు ప్రకటించి షాక్ ఇచ్చారు.

## స్తబ్దుగా ఉంటూనే..

రెహమాన్, ఆయన భార్య సైరా బాను తమ 29 సంవత్సరాల వైవాహిక జీవితానికి ముగింపు పలికారు. ఈ వార్త ఆయన అభిమానులను తీవ్ర షాక్‌కు గురి చేసింది. ఈ విషయమై ఏఆర్ రెహమాన్ తన సోషల్ మీడియా పోస్ట్ లో ఇలా రాసుకొచ్చారు. ఏఆర్ రెహమాన్ 1995లో సైరా బానుని వివాహం చేసుకున్నారు. వీరిది పెద్దలు కుదిర్చిన వివాహం. సైరాతో తన తల్లి పెళ్లిని ఫిక్స్ చేసిందని సిమి గరేవాల్ చాట్ షోలో ఏఆర్ రెహమాన్ వెల్లడించారు. తనకు కూడా వధువు దొరకడం లేదని, అందుకే తన తల్లికి నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నానని అన్నారు. ఏఆర్ రెహమాన్, సైరా బాను వివాహమై 29 ఏళ్లు. వీరిద్దరికీ ఖతీజా, రహీమా, అమీన్ అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## జోరు మీదున్నారు

ప్రస్తుతం ఇండస్ట్రీలో విడాకుల ట్రెండ్ జోరుగా నడుస్తుంది. ఓవైపు పలువురు స్టార్స్ వైవాహిక బంధంలోకి అడుగుపెడుడుతుంటే మరోవైపు బ్యూటీఫుల్ కపుల్స్ డివోర్స్ అనౌన్స్ చేసి అభిమానులకు షాకిస్తున్నారు. 2024 ఏడాది మొదలై 7 నెలలు గడుస్తుంటే ఇప్పటికే ఐదు సెలబ్రెటీ జంటలు





విడిపోయాయి. బాలీవుడ్ నటి, ఒకప్పటీ డ్రీమ్ గర్ల్ హేమమాలిని, ధర్మేంద్రల కుమార్తె ఈషా డియోల్ తన భర్త భరత్ తఖ్తానీ నుంచి విడాకులు తీసుకుంది. బాలీవుడ్ నటి, ఒకప్పటీ డ్రీమ్ గర్ల్ హేమమాలిని, ధర్మేంద్రల కుమార్తె ఈషా డియోల్ తన భర్త భరత్ తఖ్తానీ నుంచి విడాకులు తీసుకుంది. 2012న జూన్ 29న ఇస్కాన్ దేవాలయంలో పెళ్లి చేసుకున్న వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఏడాది వీరిద్దరు డివోర్స్ తీసుకున్నట్లు ప్రకటించారు. నాగార్జున నటించిన చంద్రలేఖ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఇషా కొప్పికర్.. వ్యాపారవేత్త టిమ్మీ నారంగ్ తో విడిపోతున్నట్లు ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించారు. 2009లో పెళ్లి చేసుకున్న వీరిద్దరికి ఒక కుమార్తె ఉంది.

నాగార్జున నటించిన చంద్రలేఖ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఇషా కొప్పికర్.. వ్యాపారవేత్త టిమ్మీ నారంగ్ తో విడిపోతున్నట్లు ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించారు. 2009లో పెళ్లి చేసుకున్న వీరిద్దరికి ఒక కుమార్తె ఉంది.

బుల్లితెర నటి దల్జీత్ కౌర్ ఆమె రెండో భర్త నిఖిల్ పటేల్ కూడా ఈ ఏడాదిలోనే విడిపోవాలని నిర్ణయించుకున్నారు. పెళ్లి తర్వాత భర్తతో కలిసి కెన్యాలో సెటిల్ అయిన దల్జీత్ కౌర్.. ఇటీవలే ఇండియాకు తిరిగి వచ్చింది. ఆ తర్వాత తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది.

ఇక బాలీవుడ్ ఇండస్ట్రీలో ఫేమస్ లవ్ బర్డ్స్ అర్జున్ కపూర్, మలైకా అరోరా కూడా ఈ ఏడాది విడిపోయారు. వీరిద్దరి బ్రేకప్ గురించి అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ కలిసి కనిపించడం లేదు. అలాగే అర్జున్ పుట్టినరోజు వేడుకలలో మలైకా పాల్గొనలేదు.

ఇక టిమిండియా క్రికెటర్ హార్దిక్ పాడ్య, నటి కం మోడల్ నటాసా స్టాంకోవిచ్ కూడా ఈ ఏడాదిలోనే తన వైవాహిక బంధాన్ని ముగించారు. వీరిద్దరికి కుమారుడు అగస్త్య ఉన్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా వీరిద్దరు విడాకుల గురించి సోషల్ మీడియాలో పెద్ద చర్చే నడిచింది.

## ప్రేమ.. పెండ్లి.. విడాకులు


సినీ ఇండస్ట్రీలో విడాకులు తీసుకునే వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. సెలబ్రిటీలు ఎంత వేగంగా పెళ్లిళ్లు చేసుకుంటున్నారో అంతే వేగంగా విడాకులు కూడా తీసుకుంటున్నారు. ఇటీవల కాలంలో విడాకులు తీసుకునే సినీ తారలు ఎక్కువైపోతున్నారు. ఏ రోజు ఎవరు విడాకులు గురించి ప్రకటిస్తారో అనే విధాగా పరిస్థితి మారిపోయింది. కలిసి ఉండలేక స్టార్స్ ఇలా విడాకుల బాట పడుతున్నారు. ఇటీవలి కాలంలో చాలా మంది సెలబ్రిటీలు చిన్నచిన్న విషయాలు, చిన్న చిన్న తగదాలను మనస్పర్థలు వచ్చి విడాకులు తీసుకుంటున్నారు. ఎన్నో ఏండ్ల తన ప్రేమపూర్వక బంధానికి ఫుల్ స్టాప్ పెట్టాలనుకుంటున్నారు. చాలా మంది విభేదాలతో విడాకులు తీసుకున్నారు. చాలామంది సెలబ్రిటీల జీవితాలు ఇలాగే ఉన్నాయి. భాషతో సంబంధం లేకుండా చాలామంది సెలబ్రిటీలు విడాకులు తీసుకుంటున్నారు. విచారణలో భాగంగా తాము కలిసి ఉండాలనుకోవడం లేదని.. విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు కోర్టుకు తెలియజేశారు. అలాగే.. వారు విడిపోవడానికి గల కారణాలను న్యాయస్థానానికి తెలిపారు. ఇరువురి వాదనలు విన్న చెన్నై ఫ్యామిలీ కోర్టు ఫైనల్ తీర్పును ఈ నెల 27కి వాయిదా వేసింది. విడాకుల విషయంలో సూపర్ స్టార్ రజనీకాంత్ రంగంలో దిగినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో ధనుష్ , ఐశ్వర్యల వైవాహిక జీవితానికి త్వరలోనే తెరపడనుంది. వీరికి ఇద్దరు కుమారులు.

బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళా మటోండ్కర్ కూడా తన వివాహ బంధాన్ని తెంచుకోవాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. హీరోయిన్ ఊర్మిళ భర్త మోసిన్ అక్తర్ మీర్నుంచి విడాకులు కావాలంటూ నాలుగు నెలల క్రితమే కోర్టుకు ఆశ్రయించినట్టు తెలుస్తోంది. పరస్పర అంగీకారంతో ఈ జంట తమ వివాహ బంధాన్ని ఎండ్ చేయాలనీ, భర్త నుంచి తనకు విడాకులు కావాలని ఉర్మిళ కోర్టు మెట్లు ఎక్కినట్టు సమాచారం. ఎందుకు విడాకులు తీసుకోవాలని భావిస్తున్నారో అనే విషయం ఇంకా బయటకు రాలేదు. వాస్తవానికి ఊర్మిళ మటోండ్కర్, మోసిన్ అక్తర్ మీర్ వివాహం అప్పట్లో బాలీవుడ్ లో హాట్ టాపిక్‌గా మారింది. ఎందుకంటే.. వీరిద్దరిది ఊ మతాంతర వివాహం. వాళ్లిద్దరి మధ్య ఏజ్ గ్యాప్ చర్చనీయం అంశంగా మారింది. దాదాపు 10 సంవత్సరాలు తన కంటే చిన్నవాడైన మోసిన్ అక్తర్ మీర్ ను హీరోయిన్ ఊర్మిళ ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరి వివాహం ఫిబ్రవరి 4. 2016లో జరిగింది. వారు 8 సంవత్సరాల తర్వాత విడాకులు తీసుకోనున్నట్లు సమాచారం. అయితే .. విషయంపై ఈ జంట నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన కానీ, స్పందన కానీ రాలేదు. ఇదిలాఉంటే.. హీరోయిన్ ఊర్మిళకు 50 ఏళ్లు కాగా.. ఆమె భర్త మోసిన్ అక్తర్ మీర్ కు 40 ఏళ్లే. మొహ్సిన్ అక్తర్ మీర్ విషయానికి వస్తే.. అతను వ్యాపారవేత్త, మోడల్ కూడా. ఆ తరవాత నటనపై ఆస్తకితో ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. 2009లో 'ఇట్స్ ఎ మ్యాన్స్ వరల్డ్' సినిమాతో తొలిసారి నటుడిగా పరిచయం అయ్యారు. ఆ తర్వాత 'బీఏ పాస్', 'లక్ బై ఛాన్స్', 'ముంబై మస్త్ ఖలందర్' వంటి సినిమాలు చేశాడు. అయితే.. ఈ మూవీస్ తో అంతగా గుర్తింపు రాకపోవడంతో.. తిరిగి తన వ్యాపారాలపై మీద దృష్టి పెట్టారని సమాచారం. వాస్తవానికి ఇద్దరు ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ పెళ్లిలో ఊర్మిళ మటోండ్కర్, మోసిన్ అక్తర్ మీర్ తొలిసారి ఒకరికొకరు పరిచయమన్నట్టు టాక్. ఆ తర్వాత ప్రేమ. రెండేళ్ల ప్రేమ తర్వాత సీక్రెట్ గా గోల్డెన్ టెంపుల్ లో పెళ్లి చేసుకున్నారు. ఇక ఊర్మిళ మటోండ్కర్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం లేదు. అంతం, గాయం, అనగనగా ఒక రోజు సినిమాల్లో నటించింది. అలాగే.. 'మనీ మనీ' మూవీలో ఓ స్పెషల్ సాంగ్ లో స్పెప్పులేసింది. కానీ బ్యూటీకి రంగీలా అనే సినిమాతో తెగ క్రేజ్ వచ్చింది. ఇలా సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. మరో సారి ఊర్మిళ మటోండ్కర్ తన కెరీర్‌పై దృష్టి పెట్టాలనుకుంటున్నారు. జాగ్రత్తగా ఆలోచించిన తర్వాతే విడాకుల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రచారంపై ఊర్మిళ గానీ, ఆమె భర్త మొహ్సిన్ అక్తర్ మీర్ ఏదైనా ప్రకటన చేస్తే తప్ప ఈ విషయంలో క్లారిటీ రాదు.













రెబెల్ స్టార్ ప్రభాస్‌తో రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు వంటి ప్రెస్టీజియస్ మూవీస్ లో నటిస్తోంది బ్యూటిఫుల్ హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ నేపథ్యంలో ఆమె ఆస్క్ నిధి పేరుతో ఛాట్ చేసింది. పర్సనల్, కెరీర్ విషయాలపై నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. మూవీ లవర్స్, అభిమానులు నిధి అగర్వాల్ కు ప్రశ్నలు పంపించేందుకు ఆసక్తి చూపించారు.

ప్రభాస్‌తో కలిసి నటిస్తున్న రాజా సాబ్ సినిమా సెట్‌లో ఎంతో సరదాగా పనిచేశామని, ఈ మూవీ టీమ్‌లో ఎంతో డెడికేషన్ ఉందని నిధి అగర్వాల్ తెలిపింది. పవన్ కల్యాణ్ తో రీసెంట్ గ్లా ఓ సెల్ఫీ తీసుకున్నానని, త్వరలోనే ఆ సెల్ఫీ పోస్ట్ చేస్తానని నిధి ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది. తనకు తెలుగు బాగా మాట్లాడటం వచ్చు అని, కేవలం అందరికీ నమస్కారం అనే బ్యాచ్  కాదని ఫన్నీగా ఆన్సర్ చెప్పింది. పీఆర్ మెయింటేన్ చేయడం తనకు కష్టమైన పనిగా అనిపిస్తుందని పేర్కొంది. నెక్ట్ ఇయర్ తన రెండు మూవీస్ రాజా సాబ్, హరి హర వీరమల్లు రిలీజ్ అవుతాయని, ఆ రెండు చిత్రాలతో నాయికగా ప్రేక్షకు లకు మరింత చేరువవుతానని ఆశాభావం వ్యక్తం చేసింది నిధి అగర్వాల్. ఈ రెండు చిత్రాలతో పాటు మరో సర్ ప్రైజింగ్ మూవీ కూడా ఉందని తెలిపింది.

సూర్య చిత్ర
శుక్రవారం 6 డిసెంబర్ 2024



# ఓటీటీలో 21 సినిమాలు

## 6 చాలా స్పెషల్- తెలుగులో 2- బోల్డ్, హారర్, రివేంజ్, యాక్షన్ థ్రిల్లర్స్ ఇంట్రెస్టింగ్!

ఓటీటీల్లోకి ఈ వారం 21 సినిమాలు డిజిటల్ స్ట్రీమింగ్ కానున్నాయి. వాటిలో చూసేందుకు కేవలం 6 మాత్రమే స్పెషల్‌గా ఉన్నాయి. అవన్నీ హారర్, బోల్డ్ అండ్ రొమాంటిక్, యాక్షన్ థ్రిల్లర్, రివేంజ్ డ్రామా జోనర్స్‌తో ఉన్నాయి. ఇక వీటిలో రెండు మాత్రమే తెలుగు భాషలో అందుబాటులో ఉండనున్నాయి.

నిజానికి, వారం వారం ఓటీటీల్లో సినిమాలు అదరగొడుతున్నాయి. ప్రతి శుక్రవారం పది నుంచి 25 వరకు సినిమాలు ఓటీటీల్లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను అలరిస్తున్నాయి. థియేటర్స్ లో కొత్త సినిమాలు విడుదలై ఆకట్టుకుంటుంటే.. ఓటీటీలో పలు సినిమాలు విడుదలై ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. ఇక ఈ వారం థియేటర్స్ లో ఒకే ఒక్క సినిమా సందడి చేయనుంది. ఆ సినిమానే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పుష్ప 2 సినిమా కోసం ప్రేక్షకులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాతో మరోసారి అల్లు అర్జున్ రికార్డ్స్ బద్దలు కొట్టనున్నారని అంటున్నారు ఫ్యాన్స్. ఇక ఓటీటీలో శివ కార్తికేయన్, సాయి పల్లవి కీలక పాత్రల్లో నటించిన అమరన్ ఓటీటీలో విడుదలకానుంది. ఈ సినిమాతో పాటు ఓటీటీలో విడుదల కానున్న సినిమాలు ఇవే.

**ఓటీటీలో 21 సినిమాలు**

ఇలా ఈ వారం ఓటీటీలోకి 21 సినిమాలు, వెబ్ సిరీస్‌లు కలిపి డిజిటల్ స్ట్రీమింగ్ కానున్నాయి. వాటిలో అలియా భట్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ జిగ్రా, యాక్షన్ డ్రామా అగ్ని, హారర్ మూవీ స్మైల్ 2, రివేంజ్ థ్రిల్లర్ సిరీస్ మైరీ, తెలుగు డబ్బింగ్ హిందీ యాక్షన్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ తానవ్ 2, తృప్తి దిమ్రి బోల్డ్ అండ్ రొమాంటిక్ మూవీ విక్కీ విద్యా కా వో వాలా వీడియో చాలా స్పెషల్‌గా ఉన్నాయి.

**6 మాత్రమే స్పెషల్**

అయితే, వీటిలో ఒక తానవ్ 2, విక్కీ విద్యా కా వో వాలా రెండు మాత్రమే తెలుగులో అందుబాటులో ఉండగా.. హారర్ చిత్రం స్మైల్ 2 రెండు ఓటీటీల్లో స్ట్రీమింగ్ కానుంది. ఇక ఈ వారం స్ట్రైట్ తెలుగు సినిమాల ఓటీటీలో రిలీజ్ లేనట్లుగా తెలుస్తోంది. ఏవైనా సడెన్ ఓటీటీ ఎంట్రీలు ఇచ్చే అవకాశం కూడా ఉంది. ఇదిలా ఉంటే, ఈ వారం 21 సినిమాల్లో నాలుగు సినిమాలు, రెండు వెబ్ సిరీస్‌లతో 6 మాత్రమే స్పెషల్‌గా ఉన్నాయి.

**నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ**

చర్చిల్ ఎట్ వార్ (హాలీవుడ్ వెబ్ సిరీస్)- డిసెంబర్ 4

దట్ క్రిస్మస్ (యానిమేటెడ్ ఫాంటసీ మూవీ)- డిసెంబర్ 4

ది ఓన్లీ గర్ల్ ఇన్ ది ఆర్కెస్ట్రా (ఇంగ్లీష్ డాక్యుమెంటరీ చిత్రం)- డిసెంబర్ 4

ది అల్టిమేటమ్ మ్యారీ ఆర్ మూవ్ ఆన్ సీజన్ 3 (ఇంగ్లీష్ వెబ్ సిరీస్)- డిసెంబర్ 4

బ్లాక్ డవ్జ్ (హాలీవుడ్ సినిమా)- డిసెంబర్ 5

ఏ నాన్సెన్స్ క్రిస్మస్ విత్ సబరినా కార్పెంటర్ (ఇంగ్లీష్ చిత్రం)- డిసెంబర్ 5


బిగ్గెస్ట్ హైస్ట్ ఎవర్ (ఇంగ్లీష్ బ్యాంక్ రాబరీ మూవీ)- డిసెంబర్ 5

జిగ్రా (అలియా భట్ హిందీ చిత్రం)- డిసెంబర్ 6

విక్కీ విద్యా కా వో వాలా వీడియో (హిందీ రొమాంటిక్ కామెడీ మూవీ)- డిసెంబర్ 6

మేరీ (ఇంగ్లీష్ సినిమా)- డిసెంబర్ 6

**అమెజాన్ ప్రైమ్ ఓటీటీ**






జాక్ ఇన్‌టైమ్ ఫర్ క్రిస్మస్ (ఇంగ్లీష్ మూవీ)- డిసెంబర్ 3

పాప్ కల్చర్ జియోపార్డీ (హాలీవుడ్ టీవీ షో)- డిసెంబర్ 4

స్మైల్ 2 (ఇంగ్లీష్ హారర్ మూవీ) (రెంటల్ విధానంలో)- డిసెంబర్ 4

అగ్ని (హిందీ యాక్షన్ డ్రామా మూవీ)- డిసెంబర్ 6

ది స్టిక్కీ (హిస్టరీ వెబ్ సిరీస్)- డిసెంబర్ 6

**డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఓటీటీ**

ది ఒరిజినల్ (కొరియన్ వెబ్ సిరీస్)- డిసెంబర్ 3

లైట్ షాప్ (కొరియన్ మిస్టరీ వెబ్ సిరీస్)- డిసెంబర్4

**జియో సినిమా ఓటీటీ**

క్రియేచ్ కమాండోస్ (యానిమేటెడ్ మూవీ)- డిసెంబర్ 6

లాంగింగ్ (ఇంగ్లీష్ కామెడీ డ్రామా చిత్రం)- డిసెంబర్ 7

స్మైల్ 2 (ఇంగ్లీష్ హారర్ సినిమా)- డిసెంబర్ 4

మైరీ (హిందీ రివేంజ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- జీ5 ఓటీటీ- డిసెంబర్ 6

తానవ్ 2 (తెలుగు డబ్బింగ్ హిందీ యాక్షన్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- సోనీ లివ్







టాలీవుడ్‌లో ఎక్కువగా గ్లామర్ పాత్రలు చేసిన శ్రద్ధాదాస్ ఫస్ట్ టైమ్ ఓ హారర్ మూవీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. త్రికాల పేరుతో తెరకెక్కుతోన్న ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను దిల్‌రాజు రిలీజ్ చేశాడు. ఈ మూవీలో మాస్టర్ మహేంద్రన్, అజయ్ కీలక పాత్రల్లో నటిస్తోన్నారు. శ్రద్ధాదాస్ పారిజాత పర్వం తర్వాత హారర్ మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది శ్రద్ధాదాస్. ఈ సినిమాకు త్రికాల అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ హారర్ మూవీలో శ్రద్ధాదాస్‌తో పాటు అజయ్, మాస్టర్ మహేంద్రన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. క్రైస్ట్ ఆఫ్ గాడ్ అనే ట్యాగ్‌లైన్‌తో ఈ మూవీ రూపొందుతోంది.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 6 డిసెంబర్ 2024


# సినిమా పాటలలో పొడుపు కథలు

తెలుగు సినిమాకు దాదాపు 80 సం. ఘన చరిత్ర ఉంది. పొడుపు కథలపై ఆసక్తిగల దర్శకులు పొడుపుకథలను పాటలుగా రాయించి చిత్రాలలో కథానుకూలంగా ఇముడ్చారు. కొసరాజు, వేటూరి, దాక్టరు సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, దాశరధి, ఆత్రేయ, అప్పలాచార్య, మల్లాది మొ. ప్రముఖ సినీ కవులందరూ పొడుపు కథలను సినీగేయ రూపంలో రాసినవారే. ఇలాంటి గేయాలు తెలుగు సినిమాలలో అరవైదాకా ఉన్నట్లు తెలుస్తుంది. ఆయా రచయితలకు నిర్మాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ, మచ్చుకు ఎనిమిది గేయాలను మాత్రం ఈ దిగువ అందజేస్తున్నాం.

అతడు : ఎగురలేని పిట్ట పేరుపెట్టా కోడిపెట్టా
పిట్టగాని పిట్ట లొట్టిపిట్ట లొట్టిపిట్టా
కోడిపెట్ట, లొట్టిపిట్ట, కోడిపెట్ట
మాపటేల మల్లెలెట్టి నన్నుకొట్ట
ఆమె : చ. కూతపొగరు మీదున్న పుంజో,
కూతెట్టేరాయి పేరు చెప్పుకో
రెక్కలున్న రాయిపేరు చెప్పుకో,
చేతయితే చెప్పుకో కాకుంటే తప్పుకో
అతడు : రెక్కలున్న రాయంట
చుక్కలేని రేయంట
నక్కజిత్తు వేశావో
మక్కె విరగదంతా !
ఆమె : అహహ
రెక్కలున్న రాయిపేరు పావురాయి
కూతెట్టే రాయి కీచురాయి కీచురాయి
పావురాలు కీచురాయి పావురాయి
ఆబడాయి ఈలడాయి ఆపవోయి
సినిమా : సాహసవంతుడు, రచన : వేటూరి

5

ఎందో చెప్పండి చూద్దాం ఏందో చెప్పండి
నల్లబల్లపై రాసేది తెల్లసుద్దతో వేసేది
చక్కని చారలు ఒంటిన వున్నవి, జానెడు జానెడు మీసాలున్నవి
గోళ్ళు విప్పితే గుండెలు బగులు, కోరలు జాపితే కొంగర బుట్టు
– అమ్మయ్యో పిల్లి ! పిల్లి ! పిల్లి; పిల్లి కాదదీ
– జింక ! జింక ! జింక కాదదీ
– మరేంటి? మ్యావు మ్యావు మను పిల్లి కాదదీ, చివ్వున ఎగిరే జింక కాదదీ.
(పులి ! పులి)
వెర్రిచూపులతో వికారపెట్టును, కొక్కిరింపులతో కొట్టవచ్చును
చేతికి చిక్కిన దెత్తుకుపోవును, చిలిపి చేష్టలతో గలిబిలి చేయును
– పిచ్చిది ! పిచ్చిది
పిచ్చిది కాదు ఎచ్చిది కాదు, మొగము చూచితే ముసలి అవ్వ
అది మాటలాడుటకు మనిషే కాదది. (ఊశ్చి? కోతి ! కోతి !)
ఆకారంలో గజిబిజివున్నా, అంకెలు జూస్తే బోధపడతది,
వందారూపాయ్ ఏభై అర్థా ! పాతిక ఖరీదు నాలుగణాలే,
తికమక అంతా పాపలలోపే తెలుసుకుంటే
బహు–సులువుగ వుంటది. (నయాపైసా ! నయాపైసా)
రెండు పక్కలా రెక్కలుంటవి, రివ్వుమని ఎగురుతుంటది
గాలి వేగమున కదులు తుంటది కావాలంటే ఆగుతుంటది. (పక్షి ! పక్షి)
ప్రాణం గలిగిన పక్షేగాదు, మరలు దిప్పనిది పరుగిడలేదు.
(విమానం ! విమానం)
సినిమా : ఎత్తుకు పై ఎత్తు, రచన : కొసరాజు

6

బూచాడమ్మా బూచాడు – బుల్లి పెట్టెలోవున్నాడు
కళ్ళకెపుడు కనబడడు – కబురులెన్నో చెపుతాడు (బూచా)
గురుగురుమంటూ గోలెడతాడు హల్లో అని మొదలెడతాడు
ఎక్కడవున్నా ఎవ్వరినైనా – పలుకరించి కలుపుతాడు (బూచా)
తెలుగు తమిళ హిందీ కన్నడ భాషా బేదాలెరుగని వాడూ
కులము మతము జాతేదైనా – గుండెలు గొంతులు ఒకటంటాడూ (బూచా)
ఢిల్లీ, మద్రాస్, హైద్రాబాద్
రష్యా, అమెరికా, లండన్, జపాన్
ఎక్కడికైనా వెళుతుంటాడూ
ఎల్లలు మనకూ లేవంటాడూ
ఒకే తీగపై నడిపిస్తాడూ
ఒకే ప్రపంచం అనిపిస్తాడు (బూచా)
సినిమా : బడిపంతులు, రచన : ఆత్రేయ

7

రవి : అడగాలని వుంది – ఒకటడగాలని వుంది.
అడిగిన దానికి బదులిస్తే
అరుణ : ఇస్తే
రవి : అందుకు బహుమానం ఒకటుంది
రవి : ఎదురుగా నిలుచుండే – ఎంతో ముద్దుగ మెరిసే దేది?
అందీ అందకుంటే – ఇంకెంతో అందించేదీ?
అరుణ : చేప ! చూపు ! సిగ్గు ! మొగ్గ
రవి : మొగ్గకాదు – కన్నెపిల్ల బుగ్గ !!
అరుణ : కొత్తగా రుచి చూస్తుంటే – మత్తుగా వుండేదేదీ ?
మళ్ళీ తలచుకొంటే మరింత రుచిగా వుండేదేదీ?
రవి : వెన్న ! జున్ను ! తీపి ! పులుపు !
అరుణ : పులుపు కాదు – తొలి వలపు !!
రవి : ఎంతగా చలివేస్తుంటే – అంతగా మనసయేదేదీ? ఎంతగా చేరదీస్తే
అంతగా మురిపించేదేదీ?
అరుణ : కుంపటి ! దుప్పటి ! గొంగళి ! కంబళి
రవి : కంబళి కాదు – కౌగిలి !!
రవి : అడగాలని వుంది – అది అడగాలని వుంది !
అరుణ : అడగంగానే ఇచ్చేస్తే – అందులో రుచియేముంది?
సినిమా : చిన్ననాటి స్నేహితులు, రచన : సి. నారాయణ రెడ్డి

8

కాశి : సవాల్ సవాలన్న చిన్నదానా సవాల్ పై
సవాల్ నన్నాడించెవో చేతులు జోడించేవో సవాల్
నారయ్య : సై సామీ సై
బంగారు : వెయ్యి అయ్యోరా – ముందే నువ్వు వెయ్యి !
కాశి : వెన్నెలలో వికసించే తామర కమలం మీద ఒంటిరేక కలువపూలు
జంటగ మొలిచాయంట అంటే ఏమిటో – ఆ వింత ఏమిటో?
నారయ్య : ఓస్ ఇంతే కదూ? కాసుకో !
బంగారు : పిల్లా, ఎత్తుకోసెప్తా
మంజు : సవాలు చేసిన చిన్నవాడా ఆవింత నీ చెంతనే వుందిలే
బంగారు : ఉందిలే
నారయ్య : ఏందిరా?
బంగారు : ఏందో?
మంజు : (తామరకమలం తరుణినగుమొగం)
బంగారు : హా ! అద్దదీ
మంజు : (కలువల జోడే కాటుక కన్నులు)
బంగారు : జా – జా – జా
మంజు : మునులున్న వనములో ఎలమావి నీడలో చిలకల్లు పెంచిన
దెవరోయీ ! ఆ చిన్నారి కన్నవాడు సింగంతో చెలగాడే మొనగా
డోయ్ – ఓ మొనగాడా ! ఆ బాలుని
పేరేమోయీ ఆ మాటేయన ఆటౌనోయ్
కాశి : (ఆ బాలే శకుంతలా – అవునా బాలుడే వీరకుమార – భరతుడు,
ఆ ఆటే నవరస భరితమౌ భారతము)
కాశి : మగరాయనిపై అలిగిన సొగసరి మొగమున – తోచీతోచనిదేమో?
మంజు : (పెదవుల దాగిన చిరునవ్వు)
కాశి : నిదుర మబ్బులో వున్న అర్జునుని చూచిందెవరోతల పూచిందెవరో?
మంజు : (ఉవ్విళ్లూరే ఉలూచి కాదా!)
కాశి : నీటిపైన కలకలా – కొమ్మమీద కిలకిలా
విలవిలా కిలకిలా ఏమిటాకథ, చినదానా ఏమిటాకధ?
బంగారు : చేపలు పచ్చులు చెప్పు
నారయ్య : కాదు కప్పలు కోతులు
కాశి : కాదు... కాదు.
సినిమా : జయభేరి, రచన : మల్లాది

విడుపులు

1 గేయంలోనే విడుపు ఉంది 2 గేయంలోనే విడుపు ఉంది
3 రేడియో 4 గేయం లోనే విడుపు ఉంది
5 గేయంలోనే విడుపు ఉంది
6, 7, 8 గేయంలోనే విడుపు ఉంది.

– షేక్ అబ్దుల్ హకీం జాని,
తెనాలి. 9949429827.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 6 డిసెంబర్ 2024




శృతిబన్నాటీ



నేహా శర్మ తెలుగు ప్రేక్షకులు ఈమెను మరిచిపోయి చాలా కాలం అవుతుంది. రామ్ చరణ్ వంటి స్టార్ తో నటించినా ఆమెకు అంతగా ఫేమ్ రాలేదు. కారణం ఏంటంటే అది ఆయన మొదటి సినిమా .2007లో చిరుత చిత్రంతో రాంచరణ్ హీరోగా ఇండస్ట్రీ కి పరిచయమయ్యాడు. దర్శకుడు పూరి జగన్నాథ్ కి చిరంజీవి ఆ బాధ్యత ను అప్పగించాడు. పోకిరితో ఇండస్ట్రీ హిట్ కొట్టి ఫార్మ్ లో ఉన్న పూరి జగన్నాథ్ మీద చిరంజీవి గట్టి నమ్మకం ఉంచారు. చిరుత మూవీ భారీ అంచనాల మధ్య విడుదలైంది. మోడల్ నేహా శర్మ చరణ్ కి జంటగా అయితే నటించింది.ఆ మూవీలో యాటిట్యూడ్ కలిగిన రిచ్ గర్ల్ క్యారెక్టర్ లో నేహా శర్మ బాగా అలరించింది. ఆమె నటన, బాడీ లాంగ్వేజ్ ఆ పాత్రకు బాగా సెట్ అయ్యాయి. చిరుత హిట్ టాక్ తెచ్చుకున్న నేహా శర్మకు తెలుగులో బ్రేక్ మాత్రం రాలేదు. చిరుత తరువాత వరుణ్ సందేశ్ కి జంటగా కుర్రాడు మూవీ ని చేసింది. తెలుగులో ఆమెకు అదే చివరి చిత్రం అని తెలుస్తుంది.కుర్రాడు అట్టర్ ఫ్లాప్ కావడంతో టాలీవుడ్ కి ఆమె దూరమైంది.



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి  జంటగా నటిస్తున్న సినిమా “ది గర్ల్ ఫ్రెండ్”. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. “ది గర్ల్ ఫ్రెండ్” సినిమా టీజర్ త్వరలో రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. టీజర్ చూసిన సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ పుష్ప 2 ఈవెంట్ లో అప్రిషియేట్ చేశారు. డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ– డైరెక్టర్ రాహుల్ “ది గర్ల్ ఫ్రెండ్” టీజర్ చూపించాడు. రశ్మిక పర్ ఫార్మెన్స్, క్లోజప్ షాట్స్, ఎక్స్ ప్రెషన్స్ చాలా బాగున్నాయి. రాహుల్ తన యాక్టర్స్ ను బాగా సెలెక్ట్ చేసుకుంటాడు అని అన్నారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 6 డిసెంబర్ 2024
















అషురెడ్డి